ChimataMusic.com

# ఇన్ని రాశుల యునికి..

**చిత్రం: శృతిలయలు (1987)**

**పాడినవారు: S P బాలు, వాణి జయరాం**

**గీత రచయిత: అన్నమాచార్య**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

**అతడు:** ఇన్ని రాశుల యునికి.. ఇంతి చెలువపు రాశి

**ఆమె:** ఇన్ని రాశుల యునికి.. ఇంతి చెలువపు రాశి

**అతడు:** కన్నె నీ రాశి, కూటమి కలిగిన రాశి..

ఇంతి చెలువపు రాశి!!

**ఆమె:** ఇన్ని రాశుల యునికి.. ఇన్ని రాశుల యునికి..

ఇంతి చెలువపు రాశి.. ఇంతి చెలువపు రాశి

కన్నె నీ రాశి, కన్నె నీ రాశి,

కూటమి కలిగిన రాశి.. కూటమి కలిగిన రాశి..

ఇంతి చెలువపు రాశి..ఇంతి చెలువపు రాశి!!

**చరణం 1:**

**అతడు:** కలికి.. బొమవిందు గల కాంతకును ధనురాశి..

వెలయు.. మీనాక్షికినీ మీనరాశి!!

**ఆమె:** ఓ ఒ ఓ.. కలికి.. బొమవిందు గల కాంతకును ధనురాశి..

వెలయు.. ఉ ఉ ఉ.. మీనాక్షికినీ మీన రాశి..

అతడు: ఊ.. కులుకు.. ఊ.. కుచకుంభముల కొమ్మకును కుంభరాశి..

ఉ ఉ ఊ.. వెలుగు.. హరి మధ్యకును సింహరాశి!!

అ, ఆ: ఇన్ని రాశుల యునికి.. ఇంతి చెలువపు రాశి

అతడు: కన్నె నీ రాశి, కూటమి కలిగిన రాశి..

ఆమె: ఇంతి చెలువపు రాశి!!

## చరణం 2:

అతడు: చిన్ని.. మకరాంతపు పయ్యెద చేడెకు మకరరాశి..

కన్నెప్రాయపు సతికీ.. కన్నె రాశి!!

ఆమె: చిన్ని.. మకరాంతపు పయ్యెద చేడెకు మకరరాశి..

కన్నెప్రాయపు సతికి కన్నె రాశి!!

అతడు: వన్నెమై పైడి తులదూగు వనితకున్.. తులరాశి

అతడు: వన్నెమై పైడి తులదూగు వనితకున్.. (ఆమె:) తులరాశి

తిన్నని వాడిగోళ్ళ సతికి.. (అతడు:) వృశ్చికరాశి!!

అ, ఆ: ఇన్ని రాశుల యునికి.. ఇంతి చెలువపు రాశి!!

## చరణం 3:

అతడు: ఆముకొని నొరపుల మెరయు నతివకు వృషభరాశి..

ఆమె: గామిడి.. గుట్టు మాటల సతికి కర్కటకరాశి!!

ఆమె: ఓ ఒ ఓ.. ఆముకొని నొరపుల మెరయు నతివకు వృషభరాశి..

అతడు: గామిడి.. గుట్టు మాటల సతికి కర్కటకరాశి!!

కోమల చిగురు మోవి కోమలికి.. మేషరాశి..

ఆమె: ప్రేమ వేంకటపతి కలిసే ప్రియ.. (అతడు:) మిథునరాశి

ఆమె: ఉ ఉ ఊ.. (అతడు:) ప్రేమ వేంకటపతి కలిసే ప్రియ.. మిథునరాశి!!

అ, ఆ: ఇన్ని రాశుల యునికి.. ఇంతి చెలువపు రాశి

కన్నె నీ రాశి, కూటమి కలిగిన రాశి..

ఇంతి చెలువపు రాశి!!